తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

శనివారం, జులై 26, 2025 | సంపుటి-1 సంచిక-226 పేజీలు- 13

The Largest Readers Local Digital Daily



# జోరుగా పేకాట!

- మూడు ముక్కలాటతో జీవితాలు ఛిన్నాభిన్నం
- పేకాట, మద్యం వ్యసనం పట్టిపీడిస్తున్నాయి!
- పేకాట ఆడుతూ పట్టుబడితే పక్క రాష్ట్రానికి మకాం
- సమాజానికి పెనుప్రమాదంగా మారిన వైనం
- అప్పులు చేసిన మరీ ఆట.. రోడ్డున పడుతున్న కుటుంబాలు
- పోలీసులకు పట్టుబడుతున్నా మారని తీరు

3

పోలీసులు మెరుపుదాడులు చేసి పేకాటరాయుళ్లను పట్టుకుంటున్నప్పటికీ ఈ వ్యసనం అంతులేని విషాదాన్ని మిగిల్చి కుటుంబాలను అగాథంలోకి నెట్టేస్తోంది. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాలు తక్షణ ధనార్జనపై ఉన్న దురాశ ఎన్నో జీవితాలను బలిగొంటున్నాయి. లక్షల రూపాయలు పోగొట్టుకొని అప్పుల ఊబిలో కూరుకుపోయి కుటుంబ కలహాలతో సతమతమవుతున్న హృదయ విదారక సంఘటనలు నిత్యకృత్యమయ్యాయి. త్వరగా డబ్బు సంపాదించాలనే అత్యాశతో తమ ఇళ్లను, చివరికి తమ జీవితాలనే గుల్ల చేసుకుని రోడ్డున పడుతున్న కుటుంబాల దీనగాథలు కళ్ళ ముందు కదలాడుతున్నాయి. ఈ మహమ్మారి సమాజానికి పెను సవాల్‌గా మారింది.

పాపన్నపేట, (సిరి న్యూస్)

# అక్రమంగా ఎరువులు నిల్వ చేయొద్దు

- రూల్స్ బ్రేక్ చేస్తే కఠిన చర్యలు తప్పవు
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తీరుపై అసహనం
- పీఏసీఎస్ లో యూరియా నిల్వల రికార్డుల నిర్వాహణలో అలసత్వంపై ఆగ్రహం
- సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి



6



## కానుకుంట రోడ్డుకు మోక్షమెప్పుడో?

- గుంతల రోడ్డుతో ప్రమాదాలు
- ప్రమాదాలకు నిలయంగా కానుకుంట రోడ్డు

5



## చినుకు పడితే చిత్తడే!

- చిట్కుల్ ప్రభుత్వ పాఠశాలలో నిలుస్తున్న వర్షం నీరు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు,
- పట్టించుకోని అధికారులు
- అభివృద్ధికి నోచుకోని చిట్కుల్ గ్రామ హై స్కూల్ ప్రాంగణం

6

# నిమ్జ్ భూసేకరణ వేగవంతం చేయాలి

- ఫేస్ వన్ లో మొత్తం 3,240 ఎకరాల భూమి అవసరం
- ఇప్పటివరకు 2,888 ఎకరాలు సేకరణ
- గ్రామాల రైతులు, భూమి యజమానులతో చర్చించండి
- భూ బాధితులకు అండగా ప్రభుత్వం
- నిమ్జ్ ద్వారా పరిశ్రమలు, ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు
- సంగారెడ్డి కలెక్టర్ పి.ప్రావీణ్య



4

జహీరాబాద్‌లో ఏర్పాటవుతున్న నిమ్జ్ కి సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ఫేస్ వన్ లో మొత్తం 3,240 ఎకరాల భూమి అవసరం కాగా, ఇప్పటివరకు 2,888 ఎకరాల భూమి మాత్రమే స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిగిలిన భూసేకరణ ఇంకా పూర్తికాలేదని, సంబంధిత గ్రామాల రైతులు, భూమి యజమానులతో చర్చించి వీలైనంత త్వరగా భూ సేకరణ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

- ఝరాసంగం (సిరి న్యూస్)



## రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

- ప్రతి పౌరునికి రేషన్ కార్డు ముఖ్యం
- దశలవారీగా అర్హులందరికీ అందిస్తాం
- ఎమ్మెల్యే సునీత రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

3

## కళాశాలలో తాగునీటి ఎద్దడి తీర్చిన ఆవుల రాజిరెడ్డి

- నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మినీ ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు
- సామాజిక బాధ్యతగా భావిస్తా : ఆవుల రాజిరెడ్డి

2